క్లుప్తంగా

ధాన్యం బిల్లులు చెల్లించాలి

రామన్నపేట : ధాన్యం బిల్లులను వెంటనే చెల్లించాలని రైతు సంఘం మండల అధ్యక్షుడు బోయిన ఆనంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసి పదిహేను రోజులు దాటిన డబ్బుల రాక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వానాకాలం సీజన్‌కు సంబంధించిన సాగుపనులు మొదలు కావడంతో పెట్టుబడుల కోసం రైతులు అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న నాయకులు

గుండాల: మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన పొన్నగాని యాదమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.1.50 లక్షల చెక్కును గురువారం ఆల్దా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగూరి మల్లయ్య, నాయకులు పురుగుల మత్స్యగిరి, అనిల్‌కుమార్, నాగరాజు, గణేష్, లింగస్వామి, మైసయ్య, అవిలయ్య పాల్గొన్నారు.

బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని వినతి

తుర్కపల్లి: మండలంలోని కొండాపూర్ గ్రామానికి గతంలో ఉన్న బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ సర్పంచ్ మల్లేశం, పలువురు గ్రామస్తులు శుక్రవారం యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



సీమంతం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జంగమ్మ

యాదగిరిగుట్ట: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీసూపర్‌వైజర్ జంగమ్మ అన్నారు. పట్టణంలోని గుండ్లపల్లి– 2 అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. చిన్నారులకు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అక్తర్, సభ్యులు సునీత, షరీఫా, వహీదా, ఆశ, రేఖ, లక్ష్మీ, అనూష, ఫరీన తదితరులున్నారు.

'దివీస్' సహకారం అభినందనీయం



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్ : పట్టణ అభివృద్ధికి 'దివీస్' అందిస్తున్న సహకారం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో దివీస్ పరిశ్రమ సీఎస్సార్ నిధులు రూ.16లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు వనజఅనిల్‌కుమార్, అంతటి బాలరాజు, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు,సాయికృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వెంకబావితండాలో ఎస్టీఎఫ్ నిధులు రూ.25లక్షలతో చేపట్టిన డ్రెయినేజీ, సీసీరోడ్డు పనులకు సర్పంచ్ పానుగోతు పాండురంగనాయక్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాన్నారు. కార్యక్రమంలోఉపసర్పంచ్ విజయలక్ష్మి, నరేష్, భాస్కర్, శ్రీను, రఘు, గాంస్య, సుశీల, మంజుల, రాజు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మోటకొండూర్: మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మి, ప్రేమలత కుటుంబాలను ప్రభుత్వ విప్ గొంగిడి సునీత శుక్రవారం పరామర్శించారు. ఆమె వెంట జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, పైళ్ల పాండురంగారెడ్డి, శ్రీనివాస్, సుధీర, నరసింహ, బాలసిద్దులు, యాదిరెడ్డి, గౌరయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

మునుగోడు : ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఫార్మా కంపెనీ అనుమతులు రద్దుచేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు అన్నారు. మండలంలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఫార్మా కంపెనీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం 57వ రోజు కొనసాగింది. కార్యక్రమంలో వెంకన్న, అంతిరెడ్డి, యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.

సర్కార్ బడికి దాతల చేయూత

- రఘునాథపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన
- డైనింగ్‌హాల్, కిచెన్‌షెడ్లు, స్టోర్‌రూమ్స్, మరుగుదొడ్లు, వాటర్‌ప్లాంట్ ఏర్పాటు



రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో పూర్తయిన కిచెన్ షెడ్, డైనింగ్‌హాల్, స్టోర్‌రూమ్



రఘునాథపురం ఉన్నత పాఠశాలలో పూర్తికావస్తున్న బాత్రూమ్‌లు

రాజాపేట: దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీరు, కిచెన్‌షెడ్ వంటి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుల కృషితో దాతల సహకారంతో పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పిస్తుండడంతో విద్యార్థులకు సమస్యలు తొలగనున్నాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నత పాఠశాలలో..

రఘునాథపురం ఉన్నత పాఠశాలలో 300 మందికి పైగా విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాల్లో విద్యాబోధన జరుగుతుంది. వీరికి మధ్యాహ్న భోజన కిచెన్ షెడ్డు, మూత్రశాలలు, మరుగుదొడ్డి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. హైదరాబాద్‌కు చెందిన మేథా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.కోటితో కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, మంచినీటి కోసం వాటర్‌ప్లాంట్, పాఠశాల ఉపాధ్యాయులతో పాటు బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాల పనులను చేపట్టారు. ఈ పనులు త్వరలోనే పనులు పూర్తి చేసి పాఠశాలకు అప్పగించనున్నారు.

ప్రాథమిక పాఠశాలలో..

రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరు తరగతి గదుల కొరత, మంచినీరు, వంటగది వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌కు చెందిన విజయ డయాగ్నొస్టిక్స్ సెంటర్ వారి సహకారంతో పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ.30 లక్షల వ్యయంతో డైనింగ్ హాల్, కిచెన్, స్టోర్ రూమ్ వంటి సదుపాయాలు కలిగి ఉన్న భవనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దాదాపుగా ఈ భవన నిర్మాణ పనులు త్వరలోనే పూర్తిచేసి ప్రారంభించనున్నారు.

ఇబ్బందులు తొలగనున్నాయి



పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, వంటగది లేక ఇబ్బంది పడేవాళ్లం. స్వచ్ఛంద సంస్థల సహకారంతో మా పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇక మా ఇబ్బందులు తొలగనున్నాయి.

– బిందు మాధవ్, 8వ తరగతి, ఉన్నత పాఠశాల, రఘునాథపురం

మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం



ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌కు చెందిన మేథా చారిటబుల్ ట్రస్ట్, విజయ డయాగ్నొస్టిక్ సెంటర్‌తోపాటు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్‌హాల్, కిచెన్‌షెడ్, స్టోర్‌రూమ్స్, మంచినీటి వసతి, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేస్తున్నాం. దాతలకు మా కృతజ్ఞతలు.

– గాడిపల్లి శ్రవణ్, సర్పంచ్, రఘునాథపురం

సామాజిక సేవే బీర్ల ఫౌండేషన్ లక్ష్యం



ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం): సామాజిక సేవే బీర్ల ఫౌండేషన్ లక్ష్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెర్ల గ్రామస్తులకు బీర్ల పౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ఇప్పటికి 170 గ్రామాల్లో వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలేరు నియోజక వర్గంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఆత్మకూరు(ఎం) సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, ముద్దసాని సిద్దులు, తండ నర్సింహ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని నరసాపురం గ్రామ ప్రజలకు శుక్రవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి క్యాన్లను టీపీసీసీ కార్యదర్శి బీర్ల ఐలయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు నూతి రమేష్, తండ మంగమ్మ శ్రీశైలం, జెడ్పీటీసీ కోడితాల నరేందర్ గుప్తా, సర్పంచ్ కావడి మత్స్యగిరి, నరహరి పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫారసులు అమలుచేయాలి



మాట్లాడుతున్న పైళ్ల యాదిరెడ్డి

భువనగిరిటౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పైళ్ల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ధరలు నిర్ణయించి అమ్ముకునే అవకాశం నేటికీ లేదన్నారు. రైతుల బలహీనతలు దళారులు గుర్తించి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారన్నారు. నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలన్నారు. రాయగిరి రైతులకు బేడీలు వేయాడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. అలైన్మెంట్ మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, రైతు సంఘం నాయకులు పల్లె మల్లారెడ్డి, నల్లబెల్లి ముత్యాలు ఉప్పుల కొమరయ్య ,సోమన ఐలయ్య, గణేష్, ముదిగొండ రాములు, పుట్ట రమేష్ ముదిగొండ వెన్నెల పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



రామన్నపేట : విద్యార్థులకు కరపత్రం అందజేసి ప్రచారం చేస్తున్న అధ్యాపకులు



వలిగొండ: కరపత్రం ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

రామన్నపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామన్నపేట, వలిగొండ మండల కేంద్రాల్లో డిగ్రీ అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహించారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు, తల్లిదండ్రులను కలిసి కళాశాల ప్రత్యేకతలను వివరించారు. విద్యార్థులకు విద్యా బోధనతోపాటు క్రీడలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానాచార్యులు డాక్టర్ బెల్లి యాదయ్య, ఎటి మంజర్ జాఫ్రీ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ యాదగిరి, దోస్త్ కోఆర్డినేటర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ ఉంటుందని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహించి విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని అక్కడే క్రమశిక్షణతో కూడిన నాయమైన విద్యాలభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్, అధ్యాపకులు బెల్లి యాదయ్య, మంజర్ ఝాఫ్రి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



భూదాన్‌పోచంపల్లి : మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఇంటిపై ఐటీ దాడులను నిరసిస్తూ మండలంలోని జూలూరు, దంతూర్ గ్రామాల్లో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా ఐటీదాడులు చేయిస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన ప్రజల మనిషిగా పేరొందిన ఎమ్మెల్యే మరోసారి గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, శంకరమ్మ కిష్టయ్య, సర్పంచ్‌లు యాకరి రేణుక నర్సింగ్‌రావు, దోటి కుమార్, , ఐతరాజు భిక్షపతి, పులమోని బస్వయ్య, బోదాసు సత్తయ్య, మాధవరెడ్డి, పాంకుంట్ల బస్వయ్య, సిద్దగోని లింగస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపా' కేసులను ఉపసంహరించుకోవాలి



మాట్లాడుతున్న బేజాడి కుమార్

భువనగిరిటౌన్ : పీడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య, పౌరహక్కుల నేత హరగోపాల్‌పై తాడ్వాయి పోలీసులు పెట్టిన ఉపా కేసులను ఉపసంహరించుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మహిళలపై జరిగే దాడులను నిలదీసి అండగా ఉన్నందుకు కేసులు పెట్టడం తగదన్నారు. చట్ట వ్యతిరేక చర్యలను ప్రశ్నించే గొంతులపై అక్రమకేసులు పెట్టి నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: పౌరహక్కుల నేతలపై పెట్టిన ఉపా కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడీ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని మల్లాపురం గ్రామంలో న్యూడెమోక్రసీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్రె పాండరి, డివిజన్ నాయకులు మెటె అంజయ్య, స్వామి, కల్లెం బాల్ నర్సయ్య, వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు ఆలస్యం

తుర్కపల్లి : కుల, ఆదాయ సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగుతోంది. వారం రోజులుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని.. అడిగితే సర్వర్ రావడం లేదని సమాధానం చెబుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో విద్యార్థులతో పాటు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. ఆర్థికసాయానికి చేసుకునేందుకు బీసీ కుల వృత్తిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దరఖాస్తుదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగుతోందని ఆరోపిస్తూ శుక్రవారం పలువురు దరఖాస్తుదారులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.



తుర్కపల్లి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న దరఖాస్తుదారులు

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న సీఎన్ రెడ్డి

వలిగొండ : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సీఎన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ సీనియర్ నాయకుడు ఏలే చంద్ర శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో లింగ స్వామి కృష్ణ, శ్రీరాములు, శ్రీనివాస్, నాగయ్య, దుర్గయ్య, జంగయ్య, మల్లేశం పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి గ్రామానికి చెందిన బెజ్జనబోయిన లక్ష్మి అనా రోగ్యంతో మృతిచెందింది. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ రూ. 20 వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అభివృద్ధి పథంలో పట్టణాలు



యాదగిరిగుట్ట : ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



చౌటుప్పల్ : ప్రశంసపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



మోత్కూరు : మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

యాదగిరిగుట్ట: కేసీఆర్ పాలనలో పట్టణాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 172 మంది నిర్వాసితులకు సైదాపురం శివారులోని 329 సర్వే నంబర్‌లో ఇంటి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పట్టణ ప్రగతిని ప్రారంభించిందన్నారు. యాదాద్రి ఆలయ అభివృద్ధిలో భాగంగా విస్తరించిన రోడ్లలో ఇళ్లు, ప్లాట్లు, దుకాణాలు కోల్పోయిన నిర్వాసితులకు ఇప్పటికే కొంత మందికి పట్టాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు తాళ్లపల్లి నాగరాజు, గౌలికార్ అరుణ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో..

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో మహిళలు ముగ్గులు వేశారు. అనంతరం పట్టణంలో భారీ జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, కౌన్సిలర్లు గౌలికర్ అరుణ, బూడిద సురేందర్, సీస విజయలక్ష్మి, ముక్కెర్ల మల్లేశ్, ఆవుల మమత, తాళ్లపల్లి నాగరాజు, బబ్బూరి మౌనిక, కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, యస్.డి బాబా, కమీషనర్ యస్.బాలకృష్ణ, మేనేజర్ నరేష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ యం.నవీన్ గౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.కిరణ్ బాబు పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణకు ప్రజలు సహకరించాలి

మోత్కూరు : పట్టణ సుందరీకరణకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మండల ప్రత్యేక అధికారి కె.యాదయ్య అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మోత్కూరు మున్సిపల్ పట్టణ ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్రం ఆకారంలో మానవహారం నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందికి, మెప్మా సిబ్బందికి, కౌన్సిల్ సభ్యులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలి

చౌటుప్పల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలో శుక్రవారం పట్టణ ప్రగతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి లక్కారంలోని ఎంఆర్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ తీశారు. కార్మికులను సన్మానించి ఉత్తమ సేవలు అందించిన పలువురికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పని చేసే ప్రభుత్వం అధికారంలో ఉన్నందునే గ్రామాలు, పట్టణాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. మున్సిపాలిటీలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. కాగా కార్యక్రమం నడుస్తున్న సమయంలో ఫంక్షన్ హాల్ నుంచి ఎవరూ బయటికి వెళ్లకుండా ప్రధాన ద్వారానికి తాళం వేశారు. దీంతో లోపలి నుంచి బయటికి వెళ్లాల్సిన వారితో పాటు బయటి నుంచి లోపలికి వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం , కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక జెడ్పీస్కూల్‌లో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి విద్యార్థులచే మానవహారం, పట్టణ ప్రగతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెవీ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అనంతరం మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనుల బ్రోచర్‌ను విడుదల చేసి ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పారిశుద్ధ్య కార్మికులు, ఉత్తమ మహిళా సంఘాలు, రిసోర్స్‌పర్సన్‌లు, బ్యాంకు అధికారులు, మున్సిపల్ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి సన్మానించారు. అనంతరం ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా స్వయం సహాయక సంఘాలకు రూ.2.05 కోట్ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, మోటె రజిత రాజు, కుడికాల అఖిలబలరాం, దేవరాయ కుమార్, కోఆప్షన్‌సభ్యులు జల్ది నర్సింహ, నుస్రత్‌షరీఫ్, మున్సిపల్‌మేనేజర్ శ్రీనివాస్‌స్వామి, ఏఈ శ్రీరాములు, రాజేశ్, మెడికల్ ఆఫీసర్ యాదగిరి, ఏపీజీవీ బ్యాంకు రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్‌రావు, బ్యాంకు మేనేజర్లు నాగమల్లేశ్, నిహారిక, రాఘవేంద్ర పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



యాదగిరిగుట్ట : జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఆరుట్ల దంపతుల విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆరుట్ల దంపతులు కమలాదేవి, రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాల ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు, సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, అధ్యక్షుడు మామిడాల కిరణ్, ఉపాధ్యక్షుడు గుర్రాల బాలకృష్ణ, బాలరాజు, ఆలేటి విజయేందర్, రాజు, రమేష్, వెంకటేష్, భానుచందర్, సోమరాజు, రజశేఖర్, పరుశరాములు, వీరస్వామి, సోమిరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.



ఆరుట్ల దంపతుల విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

రామన్నపేట తహసీల్దార్‌గా అశోక్ రెడ్డి

రామన్నపేట : రామన్నపేట తహసీల్దార్‌గా అశోక్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బీబీనగర్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఆయన బదిలీపై రామన్నపేటకు వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న వి.ఆంజనేయులు బీబీనగర్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు డిప్యూటీ తహసీల్దార్ శివగణేష్, ఆర్ఐ నగేష్, సీనియర్ అసిస్టెంట్‌లు గాలయ్య, ఆజంఖాన్‌లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట తహసీల్దార్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో శుక్రవారం ఆర్డీఓ భూపాల్‌రెడ్డి యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌పై వచ్చిన ఆరోపణలపై విచారించారు. ప్రతిఒక్కరూ చాలా జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. విచారణకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన ఎలిమినేటి మల్లారెడ్డితో డైరెక్టర్లు

భువనగిరి : మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ చైర్మన్‌గా ఎలిమినేటి మల్లారెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు చైర్మన్‌గా వ్యవహరించిన లక్ష్మీనర్సింహ రెడ్డి సస్పెండ్ కావడంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మల్లా రెడ్డి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, శంకరయ్య, మహేష్ , స్వామి, వెంకట్‌రెడ్డి, సీతఈ నరసింహ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.